తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
19 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### ఉమెన్స్ కబడ్డీ ఫైనల్ పోటీలను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

### అతిధులుగా ఐరా రియాలిటీ పోషం నర్సిరెడ్డి

### ఫైనల్ విజేత విజయ నగరం జుట్టు



**మేళ్లచెరువు (జనంసాక్షి):**

మేళ్లచెరువు స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి మహాశివరాత్రి జాతరలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల ఉమెన్స్ కబడ్డీ ఫైనల్ పోటీలను భారీ నీటిపారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం టాస్ వేసి ఇరు జట్లను ( విజయ నగరం, విశాఖపట్నం) అభినందించి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.. ఈ సందర్భంగా ఐరా రియాలిటీ పోషం నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈ కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరినీ , ముఖ్యం గా కబడ్డీ కన్వీనర్ బోగాల శంకర్ రెడ్డి ని, కమిటీ సభ్యులను అభినందించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐరా రియాలిటీ పోషం నర్సిరెడ్డి. ఆధ్వర్యంలో , మై హోమ్ ని వా ం ం ట్ యాజమాన్యం సౌజన్యం తో, గ్రామ పెద్దల స వ ‑ య ం సహకారాలతో ప్రారంభిం చిన ఈ టోర్నమెంట్ లో ఐరా రియాల్టీ పోషం వీరారెడ్డి, ఎస్సై పరమేష్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెండ్లి లచ్చయ్య, గ్రామ పెద్దలు, యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐరా రియాలిటీ పోషం వీరారెడ్డి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని , గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సాహం కల్పించడం కోసమే మా యొక్క చిన్న ప్రయత్నం అని తెలిపారు. ఈ పోటీలను నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ముఖ్యంగా కబడ్డీ టోర్నమెంట్ కమిటీ సభ్యులను అభినందించారు.

**ఉమెన్స్ కబడ్డీ ఫైనల్ విజేత విజయ నగరం**

హోరాహోరీగా సాగిన ఉమెన్స్ కబడ్డీ ఫైనల్ మ్యాచ్లో విజయ నగరం, విశాఖపట్నం జట్లు తలపడగా విజయ నగరం జుట్టు విజయం సాధించి( విజయ నగరం 44 పాయింట్లు, వైజాగ్ 22 పాయింట్లు) లక్ష రూపాయల ప్రైజ్ మనీ సొంతం చేసుకుంది.



## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

### కలెక్టర్ బి చంద్రశేఖర్

**కనగల్లు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, రైతులను అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతులకు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు. జిల్లాలో5 లక్షల 54 వేల 347 మంది రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగి ఉన్నారని, వారిలో 2 లక్షల 41 వేల 39 మంది మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను నమోదు అయినట్లు తెలియజేశారు. మీసేవ, వ్యవసాయ విస్తరణ అధికారుల లాగిన్లు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా రైతుల లో చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్. అన్ని మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు అండగా
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
2పేజీలో

### చండూరు మున్సిపాలిటీలో

## 'క్లీన్ పాలిటిక్స్' సాధ్యమేనా?

○నూతన పాలక వర్గం ముందు సవాల్‌గా మారిన పాత సిబ్బంది అవినీతి! ○సిబ్బంది మారకపోతే పాలన మారదు ○గతంలో జరిగిన అవినీతిని ప్రక్షాళన చేస్తారా? ○ అదే అవినీతి సిబ్బందిని వెనకేసుకొస్తారా? ○చిన్నపాటి ఇల్లు కట్టుకోవాలన్నా సిబ్బందికి 'మామూళ్లు' ○అవినీతి జలగలను' తొలగించి, పారదర్శకమైన పాలన




**చండూరు, ఫిబ్రవరి 18 ( జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీలో ఇటీవలే నూతన పాలక వర్గం కొలువుదీరింది. మున్సిపల్ చైర్మన్‌గా కోడి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన వేళ, స్థానిక ప్రజల నుంచి వారిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, గత ఐదు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో తిష్టవేసిన కొంతమంది సిబ్బంది సాగిస్తున్న అవినీతి కార్యకలాపాలు ఇప్పుడు నూతన పాలక వర్గానికి పెద్ద సవాల్‌గా మారాయి.

**సిబ్బంది మారరు.. అవినీతి ఆగదు!**

మున్సిపల్ కమిషనర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలానుగుణంగా మారుతుంటారు. కానీ, క్షేత్రస్థాయిలో ఉండే మున్సిపల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ మరియు ఇతర విభాగాల వారు ఏళ్ల తరబడి ఒకే చోట కొనసాగుతున్నారు. గత ఐదు ఏళ్ల కాలంలో వీరు అనేక అక్రమాలకు పాల్పడ్డారని, సామాన్య ప్రజలను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారని పట్టణ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.భవన నిర్మాణ అనుమతులు చిన్నపాటి ఇల్లు కట్టుకోవాలన్నా సిబ్బందికి 'మామూళ్లు' ఇచ్చుకోక తప్పని పరిస్థితి.పారిశుధ్యం ఉ అభివృద్ధి పనులు కాంట్రాక్టుల కేటాయింపులో, బిల్లుల చెల్లింపులో, పారిశుద్ధ్య కార్మికుల జీతాల చెల్లింపులో భారీగా చేతులు మారుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**ప్రజా ఇబ్బందులు:**

కార్యాలయానికి వచ్చే సామాన్యులను పదే పదే తిప్పించుకోవడం, లంచం ఇస్తేనే పని పూర్తి చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది.

**నూతన చైర్మన్ నిర్ణయం కోసం ఎదురు చూపు**

కొత్తగా ఎన్నికైన కోడి శ్రీనివాసులు నాయకత్వంలోనైనా ఈ అవినీతికి చెక్ పడుతుందా.. అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో జరిగిన అవినీతిని ప్రక్షాళన చేస్తారా? లేక అదే అవినీతి సిబ్బందిని వెనకేసుకొస్తారా?" అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలంటే, ముందుగా వ్యవస్థలో పేరుకుపోయిన ఈ 'అవినీతి జలగలను' తొలగించి, పారదర్శకమైన పాలనను అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల విన్నపం**

సిబ్బంది మారకపోతే పాలన మారదు. పాత సిబ్బంది అండదండలతోనే అవినీతి సామ్రాజ్యం నడుస్తోంది. నూతన పాలక వర్గం వెంటనే స్పందించి, విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. కొత్త సిబ్బందిని నియమించి, చండూరును ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి." అని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు. త్వరలోనే నూతన పాలక వర్గం ఈ దిశగా కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని, చండూరులో అవినీతి రహిత పాలనను అందిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

జనంసాక్షి

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు ఫిబ్రవరి 18( జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు బుధవారం సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు.కల్లూరు మండలానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు రూ. 45 లక్షల,5,220 వేల విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా 33 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 9, లక్షల53, 500వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా ఆసరాగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల తహశీల్దారు పులి సాంబశివుడు, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి,పేరు వంచ సర్పంచ్ కిసర నిర్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి, చంద్రరావు, పొట్రూ అర్జున్ రావు,కీసర మోహన్ రెడ్డి, తల్లపురెడ్డి అనిమిరెడ్డి,కల్లూరు మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంపై సమిక్ష సమావేశం : సీఈఓ శోభారాణి

**వలిగొండ మండలం ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**
సీఈఓ శోభారాణి , మండల ప్రజా పరిషత్ కార్యాలయం వలిగొండ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇండ్ల నిర్మాణ పురోగతి, గ్రౌండ్ లెవెల్‌లో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చించారు. పనుల వేగవంతమైన పూర్తి కోసం అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అధికారులకు అందజేశారు.ఈ సమీక్షా సమావేశానికి జి. జలెందర్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సయ్యద అర్జుమాన్ బాను మండల పంచాయతీ అధికారి, సందీప్ రెడ్డి ఏఈఈ పీఆర్ , రమ్యశ్రీ ఏఈ పీఆర్ ఆర్. డబ్లు. ఎస్ , పరశురాములు ఏపీఓ , బి.పి. విక్రమ్ ఈసీ ,మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.సీఈఓ ఇండ్ల నిర్మాణం నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే 5 లక్షల కు మించి నిర్మాణం చేయకూడదు అని బయట అప్పులు తీసుకొని నిర్మాణం చేయొద్దు అని తెలిపినారు, భూసంబంధిత, సాంకేతిక , పరిపాలనా సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఇండ్ల నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.




ప్రతి విద్యార్థి క్రమశిక్షణ సమయాభావన అంకిత భావం ప్రణాళికలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం కొండమల్లేపల్లి, చింతకుంట్ల స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలల్లో స్థానిక శ్రీక్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్, బిట్ బ్యాంక్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, యాదగిరి, సరస్వతి, చింతకుంట్ల పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, లింగయ్య, శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, ఏవో యర్రమాద గోవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు చిన్నానాయక్, నాగయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## తుంగతుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు, రమేష్ బాబు



**తుంగతుర్తి ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**
భూమి పట్టాదార్ పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు, బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలకు అర్హులవుతారని అన్నారు, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా తమ వెంట పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ లింకు కలిగిన మొబైల్ నెంబర్ తీసుకుని దగ్గరలో ఉన్న సహాయ విస్తరణాధికారిణి గాని లేక మీసేవ కేంద్రాలలో సంప్రదించవచ్చని అన్నారు, ఫార్మర్ రిజిస్ట్రేషన్ అయిన తదుపరి 12 అంకెలు గల యూనిక్ ఐడి గల నెంబర్ పొందవచ్చని అన్నారు, యూనిక్ ఐడి పొందిన వారు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలకు అర్హులవుతారని అన్నారు, ఈనెల 27వ తేదీ లోపు ప్రతి రైతు తప్పనిసరిగా రైతు నమోదు చేసుకోవాలని అన్నారు, ఈ సమావేశంలో తహశీల్దార్ దయానందం, సహాయ వ్యవసాయ విస్తరణాధికారులు జోష్ణ, సాయి సృజన, సంతోష్ తో పాటు మీసేవ నిర్వాహకులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన నూతన వైస్ చైర్ పర్సన్

**రంజాన్ మాసం- వరాల వసంతం**
**దేవరకొండ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జువేరియా తబస్సుమ్**



**దేవరకొండ, ఫిబ్రవరి 18(జనంసాక్షి)**
రమజాన్ మహామాసం వరాలు కురిపించే మాసమని, ఈ నెలలో ప్రతి ఒక్కరూ ఎంత వీలైతే అంత సమయం ఖురాన్ తో గడపాలని, దాన ధర్మాలకు ప్రాధాన్యత ఇవ్వాలని దేవరకొండ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జువేరియా తబస్సుమ్ తెలిపారు. నేటి నుండి రంజాన్ పండుగ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా దేవరకొండ పట్టణ, పరిసర ప్రాంత ముస్లిం సోదర, సోదరి మణులందరికీ వారు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లింలందరు 30 రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తూ, భక్తిశ్రద్ధలతో నమాజ్ చేస్తూ,రంజాన్ మాసం ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.మనిషి తన జీవితంలో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం పొంది.. అల్లాహ్ చూపిన మార్గానికి దగ్గరయ్యేందుకు రమజాన్ కు మించిన మాసం మరొకటి లేదన్నారు.

# నిరుపేద గిరిజన కుటుంబానికి తండవాసుల ఆర్థిక సహాయం



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**
అసలే వారిది నిరుపేద కుటుంబం కూలీ నాలి చేసుకుంటే తప్ప డొక్కాడని దుస్థితి. గజం వ్యవసాయ భూమి లేకుండా ఉండేందుకు సరైన ఇల్లు కూడా లేని దయనీయ పరిస్థితి. దీనికి తోడు విధికి కన్ను కుట్టిందో ఏమో కానీ ఆ నిరుపేద కుటుంబాన్ని చిన్నభిన్నం చేసింది. కష్టమొచ్చినా చెప్పుకునేందుకు తండ్రి లేక ఆ చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. కొండమల్లేపల్లి మండల పరిధిలోని వడ్త్యతండా గ్రామానికి చెందిన నేనావత్ గన్య (సేవ్యతండా) కుమారుడు నేనావత్ రఘు (34) గత పది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. వారి కుటుంబం అత్యంత పేద పరిస్థితిలో ఉండడం, ఆర్థికంగా వెనుకబాటుకు గురికావడంతో చనిపోయిన వ్యక్తి తల్లిదండ్రులు వృద్ధులు కావడం భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఒక బాబు (6), పాపకు (5) సంవత్సరాలు ఉన్నాయి. దీంతో ఆ చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. చనిపోయిన వ్యక్తికి తండావాసులు దగ్గరుండి అన్ని కార్యక్రమాలు జరిపారు. స్థానిక సర్పంచ్ లక్ష్మీ సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు తొమ్మిది తండాలకు చెందిన ఉద్యోగస్తులు యువకులు క్రీడాకారులు యువకులు 97 వేల రూపాయలు, మూడు క్వింటాళ్ల బియ్యం సేకరించి తండ్రి లేని చిన్నారి పేరు మీద పోస్ట్ ఆఫీసులో సుకన్య సమృద్ధి యోజన పాప పేరు మీద ఖాతాను తెరిచి 81వేలు ఖాతాలో జమ చేశారు. పదివేల నగదును ఖర్చుల నిమిత్తం మరణించిన కుటుంబానికి అందించారు. అనంతరం తండావాసులు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయ కుటుంబంలో జన్మించి గిరిజన కుటుంబాల సాధక బాధలు తెలిసిన గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యే బాలు నాయక్, అధికారులు స్పందించి ఆధారం లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, భర్త లేని మహిళకు పెన్షన్, చిన్నారులకు మంచి భవిష్యత్తు చూపాలని తండావాసులు కోరుకుంటున్నారు. వారితోపాటు ఉన్నత స్థాయిలో ఉన్న గిరిజన సోదరులు స్పందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. తమ కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన భీమ్య నాయక్ జిల్లా కలెక్టర్, సేవ్య నాయక్, జీవన్ కుమార్, మోహన్ కుమార్, సర్పంచ్ లక్ష్మీసర్దార్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, వడ్త్య లక్కు నాయక్, ఉపసర్పంచ్ జీవా, లీమ్య నాయక్, వడ్త్య చంద్ర కుమార్ అడ్వకేట్, నేనావత్ జైలాల్ ప్రొఫెసర్, ఇస్లావత్ లక్ష్మణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



## హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**దేవరకొండ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**
చింతపల్లి మండలంలోని గాసిరాం తండాలో బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్థానిక ముఖ్య నాయకులతో కలిసి హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రజలకు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్ సి కి అందుబాటులోకి వచ్చిన కాట్ సేవలు

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి) నందు కొన్ని రకాల ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు బుధవారం ఆసుపత్రి సూపర్డెంట్ ముక్కంటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన కాట్ పథకంలో భాగంగా రోగులకు ఈసీజీ సేవలు, స్టమక్ క్లీనింగ్, ఆక్సిజన్ సహాయం అందుబాటు లోకి వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ మందా నాగరాజు ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన వైద్య సేవలు గురించి తెలుసుకొని మొదటి సారిగా వైద్య సేవలను ఆసుపత్రి సూపర్డెంట్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ అనిత, డాక్టర్ అంజుమ్ ద్వారా పొంది సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ గుండె వెంకన్న, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్,, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## డైమండ్ జువెల్లర్స్ లో ఎస్ డబ్ల్యూఏ డైమండ్ రింగ్ ప్రదర్శన

**ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**



**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలోని డైమండ్ జువెల్లర్స్ నందు గిన్నిస్ రికార్డు కలిగిన 24679 డైమండ్స్ తో కూడిన ఎస్ డబ్ల్యూఏ డైమండ్ రింగ్ ప్రదర్శనను సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలకు అందుబాటు ధరలో బంగారు ఆభరణాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, జ్యోతి కరుణాకర్, నాగులపాటి వాసు, బైరబోయిన శ్రీనివాస్, ఫరూక్,బండారు పద్మ, షోరూం నిర్వాహకులు తెడ్ల పురుషోత్తం, పొలిశెట్టి శ్రీనివాస్,రాచకొండ శ్రీనివాస్, సిటి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తొలగింపు చేయాలి

**కమిషనర్ మున్వర్ అలీ కి 32 వ డివిజన్ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వినతి**



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**
32 వ డివిజన్లోని స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ను తొలగిం చాలని కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు పెద్ద తండాలోని 26వ డివిజన్ గల ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయం లో కమిషనర్ మున్వర్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుట్టలు గుట్టలుగా పారబోస్తున్న చెత్త, వ్యర్థాలతో చెరువు కలుషితమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 31,32 డివిజన్లతోపాటు మంచినీటి రక్షిత పథకం ద్వారా నీరందుతున్న ప్రాంతాలు కలుషిత నీటిని తాగాల్సి వస్తుందన్నారు. అలాగే చెత్త వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లడంతోపాటు కాలుస్తుండటంతో పొగ గాలిలోకి వెళ్లి వాయు కాలుష్యము జరుగుతుందన్నారు. అలాగే స్మశాన వాటిక చుట్టూ పెరిగిన ముళ్ళ చెట్లు, కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించ వలసిందిగా కోరారు. స్మశాన వాటికలో నీటి సరఫరా, మరుగుదొడ్లకు మరమ్మత్తు లు నిర్వహించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ పరిష్కారం చేస్తానని, హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**



**వలిగొండ మండలం ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** ప్రభుత్వము ఉద్యమకారుల హామీలను మేనిఫెస్టోలో పెట్టి ఇప్పట వరకు ఉద్యమకారుల హామీ లను నెరవేర్చక పోవడాన్ని హాస్యాస్పదంగా ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలాన్ని దాటవేస్తూ రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక కమిటీని వేయకపోవడం కనీసం ఉద్యమకారులను గుర్తించకపోవడం వలన రాష్ట్రంలోని ఉద్యమకారులంతా అయోమయంలో పడి ఆగ్రహావేశాలకు గురవుతున్నారని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదని ఈ ప్రభుత్వం ఉద్యమకారుల అగ్రహావేశాలకు గురికాక తప్పదని హామీలు ఇచ్చినప్పట నుండి ఇప్పటివరకు తొలి దశ మలిదశ ఉద్యమకారులు ఎంతోమంది మరణించారని ఇకనైనా ఈ ప్రభుత్వం స్పందించి ఉద్యమకారుల కోరికను నెరవేర్చాలని లేనియెడల ఉద్యమకారులు తమ కార్యాచరణను రూపొందిస్తారని జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకొన్న ఎమ్మెల్యే

**దేవరకొండ, ఫిబ్రవరి 18(జనంసాక్షి)**
దేవరకొండ మండలంలోని ముదిగొండ కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. అనంతరం, స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, ప్రజ లందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా వర్ధిల్లాలని వీరభద్ర స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతూ సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రయోజనం చేకూరాలని, ప్రజా ప్రభుత్వంపై స్వామివారి కరుణాకటాక్షాలు నిలవాలని ఆకాంక్షించారు. దేవరకొండ ప్రజలందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని నింపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలి

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



### ఇంటర్ విద్య భవిష్యత్తుకు పునాది

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎ హెచ్ వెంకటేశ్వర్లు**




**చర్ల ఫిబ్రవరి 18 జనంసాక్షి :**
ప్రతి విద్యార్థి విద్యతోనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.. బుధవారం చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కాలేజీ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో వ్యయప్రయాసలతో ఈ స్థాయికి చేరుకున్నానని ఇందుకు కారణం విద్య ఒక్కటేనని అన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదవాలని సూచించారు. రాబోయే పరిక్షల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కళాశాల భవనాలకు మరమ్మతులు చేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. చర్లకు డిగ్రీ కళాశాల మంజూరు విషయమై త్వరలోనే పైస్థాయి తీసుకెళ్లి త్వరితగతిన డిగ్రీ కళాశాల మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా నోడల్ అధికారి ఎహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇంటర్ చదువులే నుంచే ఉన్నత లక్ష్యాలను అధిరోహించాడానికి మొదటి మెట్టు అని ఇంటర్ లోనే అసలైన పునాదులు వేసుకోవచ్చని సూచించారు. ఐఏఎస్, ఇంజనీరింగ్ వంటి చదువు లకు ఇంటర్మీడియట్ చదువులు బాటలు వేస్తాయన్నారు.

**ముస్కి ఉంగి డిగ్రీ భద్యత నాదే..ఎమ్మెల్యే**
ఎర్రంపాడు గ్రామానికి చెందిన ముస్కీ ఉంగి ఇంటర్ చదువు ముగిసిన తర్వాత డిగ్రీ చదివించే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు...



# సంపూర్ణమైన భక్తితోనే భగవంతుని అనుగ్రహం పొందాలి

## ప్రవచన కర్తలకు ఘనం సన్మానం

**కామేపల్లి,ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మానవ జన్మలో ఒక్కసారైనా ప్రతి ఒక్కరు తనతన ధర్మాన్ని పాటిస్తూ భగవంతుని పాదాలపై శిరస్సు వంచి మనసులో ఉన్న భావ జలాలను అర్పిస్తూ సంపూర్ణమైన భక్తితో ఆరాధిస్తే భగవంతుని అనుగ్రహం పొందగలుగుతామని ప్రముఖ ప్రవచనకర్తలు భక్తులకు వివరించారు. అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిర 31వ వార్షికోత్సవం సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలో ఉన్న శివాలయం ఆలయంలో జరుగుతున్న హరే రామ నామ సంకీర్తన సప్తహంలో భాగంగా శివాలయ ఆలయ నిర్మాణం అధ్యక్షుడు గొట్టుపర్తి శివాజీ వారి భక్తమండలి కళాబృందం ప్రముఖ ప్రవచనకర్తలు మనం తేజశ్రీ కృష్ణమూర్తి శ్రీనివాస రామానుజ దాసు పోరండ్ల నెహ్రూ కోటగిరి రాము తదితరులు భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు బుధవారం వారు ప్రసంగిస్తూ భక్తులు భగవంతుని అనుగ్రహం పొందటానికి మనకు 9 భక్తి మార్గాలు ఉన్నట్లు భాగవతం చెప్తుందని దీనిలో శ్రవణం కీర్తనం స్మరణం పాద సేవ అర్చనం వందనం దాస్యం సత్యం ఆత్మ నివేదన వంటి మార్గాలు ఉన్నాయని వీటిలో కీర్తన ద్వారా రామదాసు అన్నమయ్య త్యాగరాజు తులసీదాసు నిరాబాయి వంటి మహానుభావులు కీర్తనలు చేస్తూ అనుగ్రహం పొందగలిగారని వివరించారు. అనునిత్యం మానవుడు సన్మార్గంలో నడవాలంటే సనాతన ధర్మాన్ని పాటిస్తూ భగవన్నామస్మరణ ద్వారా భగవంతుని ఆశీస్సులు పొందగలవచ్చు అని వివరించారు సున్నితమైన ధర్మ విషయాలు భక్తులకు అనుగ్రహ భాషనా చేశారు ఈ సందర్భంగా అభివృద్ధి కేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ భక్త మండల సభ్యులు ప్రవచనకర్తలను ఘనంగా సన్మానించి సత్కరించారు.

# నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతకు అభినందన వెల్లువ

**మధిర, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** నూతనంగా ఎన్నికై మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు విద్యుత్ శాఖ మాత్యులు ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి వివిధ కుల సంఘాలు తరఫున అభినందనలు తెలిపారు. బుధవారం వివిధ కుల సంఘాల నాయకులు నూతనంగా ఎన్నికైన సామినేని సుజాతను వారి గృహమునందు వివిధ కులాల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సామినేని సుజాత వైఫ్ ఆఫ్ రామనాథంను పూలమాలతో శాలువాలతో కేక్ కటింగ్ తో ఘనంగా సన్మానించినారు . అనంతరం వైస్ చైర్మన్ కోన ధని కుమార్, టౌన్ అధ్యక్షులు రమణ గుప్తాను కేక్ కటింగ్ తో పూలమాలతో శాలువాతో వివిధ కులాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వైస్ చైర్మన్ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలో ఉన్నటువంటి ప్రజానీకానికి ముందుగా అభినందనలు తెలియజేస్తూ ఘనవిజయాన్ని చేకూర్చినందుకు అఖిలపక్ష నాయకులకు అన్ని వర్గాల ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మన మధిర మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతూ రానున్న రోజుల్లో అధిక నిధులను మన మున్సిపాలిటీకి బట్టి విక్రమార్కకు విన్నవించి వారి ద్వారా అధిక నిధులను తీసుకొచ్చి మధిర అభివృద్ధికి తోడ్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా మన భట్టి విక్రమార్క అన్నట్టు నో పాలిటిక్స్ ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతోటే ముందుకు వెళ్లావని తెలిపినారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు మధిర నియోజకవర్గం అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ ,టౌన్ అధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు, మండల సెక్రెటరీ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ, చలమాల శ్రీనివాసరావు పూసపాటి ఉమామహేశ్వర, సిధా కృష్ణ జున్ను సుదర్శన్ రావు,







నల్లగొండ నరసింహారావు, ఇల్లూరి నవీన్, చెన్నం స్వామి,రజక సంఘం నాయకులు తలుపుల వెంకటేశ్వరరావు, నకరికంటి గోవింద్ ,మల్లెల సత్యనారాయణ, పెందుర్తి రాంప్రసాద్ ,మాణిగ నరసింహారావు, యాదవ్ సంఘం ఆవుల కృష్ణ పేజి ఇంచార్జ్, తెల్లబోయిన యోగానందం, బాజినేని నాగరాజు, చంపసాల కోటేశ్వరరావు, బొమ్మ నర సింహారావు, నాయి బ్రాహ్మణ సంఘం సోమవారపు శ్రీను, ఆలేటి సత్యనారాయణ, ఆదిమూలం పుల్లారావు, ఓగిరాల వాసు, నాగులవంచ నరసింహారావు, బ్రాహ్మణ సంగం అవధానుల భాస్కరాశాస్త్రి, గద్దం అడుగు రంగ, దుర్గాప్రసాద్, కప్పగంతుల పిరాభిశాస్త్రి, ముదిగొండ విశ్వేశ్వర శాస్త్రి, వెల్లంకి రాజశాస్త్రి, కమ్మ సంఘం వంకాయలపాటి బోసు బాబు, వంకాయలపాటి రఘు,ఆర్యవైశ్య సంఘం కే ఎస్ జి ఫౌండేషన్ చైర్మన్ కోన నరసింహారావు వైఫ్ ఆఫ్ లక్ష్మి, కోనా సుబ్బారావు, కోన చంద్రశేఖర్, మహంకాళి తిలక్, పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసి జీవోను విడుదల చేయాలి**

**సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి ఆదుకోవాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం నాయక్**

**కామేపల్లి,ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఐ (ఎం) కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం బుధ వారం మండల పార్టీ కార్యాలయం గుండా బిక్షం రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు,వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను వెంటనే నేలుకొలిపి ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.సీతారామ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉపాధ్యాయ డీఎస్సీ నిర్వహించాలని కోరారు.మండల పరిధిలో పోడు భూములు, సాగులో ఉన్న పంచరాయి భూములకు తక్షణమే హక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి,డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీనివాస్, మండల నాయకులు కిన్నెర రామచంద్రయ్య, ఉప్పరి సూర్యనారాయణ, అడపా ఉపేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# త్రివేణి లో మీట్ అండ్ గ్రీట్ విత్ డైరెక్టర్

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ త్రివేణి పాఠశాలలో రాబోయే పదవ తరగతి పరీక్షలలో పిల్లలను సన్నద్ధులను చేయుటకోసం "మీట్ అండ్ గ్రీట్ విత్ డైరెక్టర్" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని తన స్వ అనుభవాలని పిల్లలకు వివరిస్తూ త్రివేణి పిల్లలు సమాజంలో మంచి లక్షణాలున్న వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు ఎంచుకున్న రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, ఎంత ఎత్తుకు ఎదిగిన కన్న తల్లిదండ్రులను అలాగే గురువులను గుర్తుచుకొని వారిని ప్రతినిత్యం స్మరించుకోవాలని తెలిపారు. ఇతరులకు ఎల్లవేళలా సహాయం చేస్తూ "కలిసి ఉంటే కలదు సుఖం" అనే నానుడి నిజం చేయాలని, పట్టుదలతో మనం ఎంచుకున్న మార్గంలో ముందుకు వెళ్లాలని "కృషితో నాస్తి దుర్భిక్షం"అనే త్రివేణి పాఠశాల నినాదాన్ని నిజం చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా త్రివేణి పాఠశాల యొక్క పూర్వ విద్యార్థులు ఐఐటి మెయిన్స్ ఎగ్జామ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వి ఎస్ ఎస్ లక్ష్మి, మోక్షిత సాయి, సాయి సాత్విక మరియు వెంకటేశ్వర్లను అభినందించి సత్కరించారు భవిష్యత్తులో అడ్వాన్స్ ఎగ్జామ్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి దేశంలోనే అత్యున్నత ఐఐటిలో చదివి భవిష్యత్తుని బంగారు మయంగా మలుచుకోవాలని దీవించారు. ఇట్టి కార్యక్రమంలో సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, చీకటి అప్పారావు, అర్చన ఠాకూర్, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## ఎడవల్లి శివాలయం కు దాతల సహకారం

**కనగల్లు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**

మండలంలోని జి యడవల్లి గ్రామంలోని శ్రీ సదా సాంబశివాలయ ముకు కనగల్లు మండల కేంద్రం లోని శివశంకర్ ఎలక్ట్రికల్ దుకాణ యాజమాన్యం ఆలయముకు సరిపడా సామాగ్రిని ఇవ్వడంతో పాటు, స్వస్తిక్ మొబైల్ షాప్ యజమాని శ్రవణ్ కుమార్ సిసి కెమెరాలను ఆలయాని ఉచితంగాఅందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శివశంకర్ ఎలక్ట్రికల్ ప్రొప్రైటర్ రామగిరి సతీష్ రావు, సీసీ కెమెరాల దాత మారేపల్లి శ్రవణ్ కుమార్ లను శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పరసనబోయిన వెంకటేశం, రమేష్ శర్మ, గౌని నరేష్, పోలే విజయ్ కుమార్, రాంబాబు, తదితరులున్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామన్నపేట, ఫిబ్రవరి18 (జనంసాక్షి):**

అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మిత్రులు సరైన నిర్వచనాన్ని అందించారు. రామన్నపేట మండల కేంద్రానికి చెందిన గురుకు శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రామన్నపేట ప్రభుత్వ పాఠశాల 2006-07 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.22,000 సేకరించిన నగదును బుధవారం మృతుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు.





## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించిన బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి

**వలిగొండ మండలం ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**

మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతగా, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.బీసీ వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని సాయిని యాదగిరి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా బీసీలకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని, బీసీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొద్దు ట్టూరు సర్పంచ్ దుబ్బా దానయ్య, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు సలిగంజి భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.



Rc.No. 1133/A9/Estt/2026 Dt:-17-02-2026

Sub:- School Education – Khammam District – Visit of the Additional Collector (LB's), Khammam to the MPPS (Girls) Madhira, Madhira Mandal on 17-02-2026 - Sri.K.Bhavani Shankar Raju, MPPS Girls Madhira – Negligence in performing the legitimate duties – Deputed to MPPS Vemsoor, Vemsoor Mandal on work adjustment basis – Orders Issued.

Ref: Visit of Additional Collector (LB's), Khammam on 17-02-2026

***

Keeping in view of the observation of the Additional Collector (LB's), Khammam during the visit to MPPS (Girls) Madhira, Madhira Mandal on 17-02-2026, Sri.K.Bhavani Shankar Raju, MPPS Girls Madhira, Madhira Mandal is hereby deputed to work at MPPS Vemsoor, Vemsoor Mandal on work adjustment basis until further orders.

Further, the Mandal Educational Officer, Madhira is hereby directed to relieve the individual with instructions to report before, the Mandal Educational Officer, Vemsoor to join in the deputed school and make alternative arrangement at MPPS Girls Madhira, Madhira Mandal and report compliance.

AS

District Educational Officer
Khammam.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు హెచ్ఎంలపై వేటు

**మధిర, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**

మధిరలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ప్రధానోపాధ్యా యులపై జిల్లా విద్యాశాఖ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. గర్ల్స్ హైస్కూల్ ఊఓ హైమావతిని వరంగల్ ఆర్జేడీకి సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీలో లోపాలు గుర్తించినట్లు సమాచారం. అలాగే ఎంపీపీఎస్ గర్ల్స్ స్కూల్ ఊఓ కెబిఎస్ రాజును వేంసూర్కు బదిలీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వల్లే ఈ చర్యలని డీఈవో జైని తెలిపారు.

## భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దారోజు భాగ్యరాజ్ పుట్టినరోజు వేడుకలు ఆయన మిత్రులు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. 19వ వార్డు యువ కాంగ్రెస్ నాయకులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాగ్యరాజ్ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. భాగ్యరాజ్ తండ్రి దారోజు జానకి రాములు రాజకీయా లలో మచ్చలేని మంచి నాయకుడిగా పేరు పొందారని తెలిపారు. వారి కుమారుడు భాగ్యరాజ్ తండ్రి బాటలో పయనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర



పృథ్వి రెడ్డి,షేక్ గౌస్,దార రంజిత్, రామకృష్ణ, శ్రీకాంత్ ,పవన్, ఆయాజ్, శ్రవణ్, కొత్త మల్లి,ఉదయ్,టైసన్ సాయి,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ ప్రథమ సమావేశం విజయవంతం

### రూ. 15 కోట్ల అభివృద్ధి పనులపై కీలక నిర్ణయాలు

**చండూరు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**

మున్సిపల్ కౌన్సిల్ మొదటి సమావేశం బుధవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడింది. పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనుల సమీక్షముఖ్యంగా పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న పనులతో పాటు, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని సభ్యులు సమీక్షించారు. రూ. 15 కోట్ల బడ్జెట్ కేటాయింపులతో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై సమగ్రమైన చర్చ జరిగింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా నిర్ణయించింది.పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపట్టణాన్ని సుందరంగా, ఆరోగ్యంగా తీర్చిదిద్దడంలో భాగంగా పారిశుద్ధ్యంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని



సభ్యులు తీర్మానించారు. ఇందుకోసం ప్రత్యేక అవగాహన కార్యక్ర మాలను రూపొందించాలని నిర్ణయించారు. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి. కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవ అభిప్రాయం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు,సామ సుజాత యాదవ రెడ్డి,జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు,కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్,కటకం రమేష్‌వార్డ్ ఆఫీసర్ సాయి రామ్ మరియు కార్యాలయ సిబ్బంది ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

**టేకులపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి):**



మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో టేకులపల్లి మండలం లచ్చతండా గ్రామానికి చెందిన భూక్య బాలాజీ కు ఇల్లందు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ టి. ఇంద్ర రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధించినట్లు టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుతున్న దాస్ తండా పంచాయితీ లచ్చ తండా గ్రామానికి చెందిన భూక్య బాలాజీ ను పట్టుకుని బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నాడని రిపోర్టు రాగా అతడిని ఇల్లందు స్పెషల్ జ్యుడీషియల్ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.ఇల్లందు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ టి. ఇంద్ర రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని, ఎస్ఐ ఆలకుంట రాజేందర్ తెలిపారు. వాహన దారులు ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపొద్దన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు పడే ఆస్కారం కూడా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది నవీన్, రమేష్ పాల్గొన్నారు.



## గ్రామాలలో ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** గ్రామాలలో ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని టి పి సి సి ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూమూల భుజంగరావు అన్నారు. మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామంలో బొడ్రాయి 9వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక సర్పంచ్ భూక్య జామా నాయక్, గ్రామస్తుల కోరిక మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని మాట్లాడారు. గిరిజనులు అన్ని మతాలకు అతీతంగా ఐక్యంగా గత తొమ్మిది సంవత్సరాల క్రితం బొడ్రాయిని ఘనంగా ప్రతిష్టాపన చేసుకుని భక్తి భావంతో బొడ్రా యి ప్రతిష్ట వార్షికోత్సవం నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. భక్తి అనేది ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతతను చే కూరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో న్యూ బంజారా హిల్స్ తండా సర్పంచ్ ధారావత్ కవిత రవీందర్ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ నూనవత్ వీరమ్మ, మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, మాజీ ఎంపీటీసీలు రమేష్ నాయక్, దేవుల నాయక్,వివిధ పార్టీల నాయకులు నూనవత్తు గోవిందు, మంచా నాయక్, ధరావత్ బిక్షం, కోటయ్య, నూనవత్ నరేష్, భూక్య శంకర్, లావూరి శంకర్, భూక్యా బాలకోటి, దారావత్ నాగరాజు,లాలు నాయక్, పాచ్య, సోమ్లా, హాము, వెంకన్న, భీమ్లా, యువకులు, ఉద్యోగులు, మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



**హాలియా, ఫిబ్రవరి 18 జనంసాక్షి:** ఈనెల 23 న శ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ 287వ జయంతి ఉత్సవాలను హాలియా పట్టణంలోని బంజారా భవన్లో నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగర్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ ప్రజలకు తెలిపారు.మంగళవారం హాలియా గెస్ట్ హౌస్ లో వివిధ గిరిజన సంఘాల నాయకుల తో సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం కోసం చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆఆాధ్యా దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న రమావత్ బీమా నాయక్ ధర్మీబాయి పుణ్య దంపతులకు ఐదవ సంతానం కలిగి 12వ ఏటనే మేరమ్మ అమ్మవారి భక్తునిగా మారి దైవాంశభూతునిగా తన ఆధ్యాత్మిక శక్తితో బంజారాలను ఏకం చేసి దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితమే రాయలసీమ కర్ణాటక తెలంగాణ ప్రాంతాలలో విశేషంగా సంచరించి సుస్థిర సమాజం కోసం లంబాడీలను ఏకతాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని కొనియాడారు. కేవలం లంబాడీలకే కాక ఆయన ప్రజలందరికీ ఆరాధనీయుడే అని అన్నారు ఈ నెల 23న హాలియా బంజారా భవన్లో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోతు భగవాన్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగోతు రవి నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవి నాయక్, నియోజకవర్గ కోశాధికారి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అనుముల మండల అధ్యక్షులు నాయక్ ఉద్యోగ సంఘం నాయకులు వెంకట్రాం నాయక్ డాక్యు నాయక్ లౌక్య నాయక్ వివిధ గిరిజన సంఘం నాయకులు సర్దార్ నాయక్ నాగేందర్ నాయక్ నరేష్ నాయక్ లాలూ నాయక్ దత్తు నాయక్ అశోక్ నాయక్ లాలూ నాయక్ జాటోత్ రాములు నాయక్ శ్రీను నాయక్ సైదా నాయక్ మోతిలాల్ నాయక్ బ్యూరో నాయక్ బక్షా బాబూజీ నాయక్ మత్రియ నాయక్ మంత్రి భాయ్ మన్యా నాయక్ ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్తి పాఠశాలలో ఘనంగా గజ్జి నాగభూషణం



### ప్రతిభా పురస్కారాల ప్రదానం



**15 ఏళ్లుగా నిరంతరాయంగా విద్యార్థులకు గజ్జి నాగభూషణం మెమోరియల్ ట్రస్ట్ ప్రోత్సాహం**

**దివ్యాంగులకు ఆర్థిక సాయం**

**ట్రై సైకిల్ పంపిణీకి హామీ**

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18 జనంసాక్షి:** నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల లో బుధవారం గజ్జి నాగభూషణం జ్ఞాపకార్థం, గజ్జి నాగభూషణం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు గత 15 సంవత్సరాలుగా గ్రామంలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే 2024-25, 2025-26 విద్యా సంవత్సరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 4, 5, 6వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ చేశారు. ప్రతిభా పురస్కారాలు మొదటి ప్రతిభా పురస్కారంగా 1,400, ద్వితీయ ప్రతిభా పురస్కారంగా 1,200 చొప్పున మొత్తం 15,600 అందజేశారు. దివ్యాంగులకు చేయూత ఇద్దరు దివ్యాంగ విద్యార్థులకు చెరో ?1,000 చొప్పున నగదు సాయం అందించారు. మానవత్వం చాటుకున్న గజ్జి కుటుంబం ఈ సందర్భంగా దివ్యాంగురాలైన ఆశ్ర వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు మరో దివ్యాంగుడైన సంపత్ కు ట్రై సైకిల్ కొనిచ్చేందుకు శివాలయ ఆలయ కమిటీ సోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షులు గజ్జి మధుసూదన్ అమృతవల్లి దంపతులు ముందుకొచ్చారు అదేవిధంగా, విద్యార్థులు యోగా సాధన చేసుకోవడానికి అవసరమైన యోగా మ్యాట్లను కామిశెట్టి సరళ అందజేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గజ్జి నాగభూషణం సతీమణి గజ్జి అనసూయ , కుమార్తె కామిశెట్టి సరళ, సర్పంచ్ కూరెల్ల నాగమణి వెంకటాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు విజయ, ఉపాధ్యాయులు అచ్చమ్మ, ప్రభాకర్, సతీష్, జానీ బేగం, సైదులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా పార్వతీ పరమేశ్వరుల రథోత్సవం



**రామన్నపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** రామన్నపేట మండలం సిరిపురంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం రాత్రి శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి విగ్రహాలను రథంపై గ్రామంలో పురవీధులకుండా స్వామివార్లను ఊరేగించారు. డప్పు సప్పులతో, భజనలు, కోలాటాలతో గ్రామంలో శివనామ స్మరణ మారుమోగాయి. గ్రామంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం కమిటీ వారికి ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మూడుదుడ్ల అనుషా రమేష్, శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ రాపోలు రమేష్, ఆలయ కమిటీ ధర్మకర్తలు సూదిని చంద్రారెడ్డి, బలుగూరి లింగస్వామి, కొంగరి జంగయ్య, మామిడి చందన, దంతూరి యాదగిరి, సింగం నరసింహ, రాపోలు అమరేంద్ర, పున్న విష్ణుమూర్తి సీతారామాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ అప్పం రామేశ్వరం, మాజీ చైర్మన్ రాపోలు స్వామి, కొంగరి వెంకటేశం, కొంగరి జంగయ్య, తుంగ మార్కయ్య, మొగిలి శ్రీనివాసు శివాలయం మాజీ చైర్మన్ పున్న శేషాద్రి భజన మండలి చైర్మన్ చేపూరి సత్యనారాయణ, బండ శ్రీనివాస్ రెడ్డి, పున్న అమరేందర్, కూనూరు రమేష్, మాజీ ఉపసర్పంచ్ లు దాసిరెడ్డి శ్రవణ్ కుమార్, పున్న వెంకటేశం వార్డ్ మెంబర్ గాదె యాదయ్య, కంకల అర్చన మల్లేశం, కూనూరు రమేష్, మామిడి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో యాదాద్రికి పోచంపల్లి పట్టు వస్త్రాల సమర్పణ

**మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేత**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా సమర్పించేందుకు పోచంపల్లి పట్టు చీరలను పద్మశాలి వృత్తిదారులు గత నెల రోజులుగా నిష్ఠా నియమాలతో ప్రత్యేక మగ్గాలపై నేసి సిద్ధం చేశారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళతాళాల నడుమ ఊరేగింపుగా పట్టు వస్త్రాలను యాదాద్రి దేవాలయం ఈవో భాస్కరరావుకు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘం ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి, ప్రధాన కార్యదర్శి భారతరత్నం, సహాయ కార్యదర్శి కడివేరు చంద్రమౌళి, సభ్యులు గంజి అంజయ్య, కర్నాటి అంజమ్మ, గుండు పాండు, సురపల్లి రవీందర్, మార్కండేయ స్వామి దేవాలయం మాజీ అధ్యక్షుడు బడుగు చండికేశ్వర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, మాజీ కోశాధికారి మంగళపల్లి రాజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన



**నేరేడుచర్ల( జనంసాక్షి) :**
మానవ మనుగడ ప్రకృతి పరిరక్షణతోనే ముడిపడి ఉందని ఇన్పాక్ట్ ట్రైనర్ కొత్త లక్ష్మణ్ అన్నారు.బుధవారం నేరేడుచర్ల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ,ప్రకృతి వనరుల సద్వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చాగోష్టి లో ప్రతి ఒక్కరూ పర్యావరణహితానికై పాటుపడాలన్నారు. మానవాళి మనుగడ ప్రకృతి పరిరక్షణతోనే ముడిపడి ఉందని,కుటుంబంలోని ప్రతివ్యక్తి విధిగా ఒక మొక్కైనా నాటి సంరక్షించాలని కోరారు. ప్రతి ఒక్కరూ మొక్కలను మక్కువతో పెంచాలన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఇంపాక్ట్ సభ్యులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు, పాఠశాల ఎకో క్లబ్ ఇన్చార్జి ఎం.జానకి రాములు, ఉపాధ్యాయులు ఎం.సైదులు, రషీద్ ఖాన్,ఎన్.నరసింహారావు, బి.బికోజి, ఎం.యాదగిరి,కే శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి,వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో చైర్మన్,వైస్ చైర్మన్ లకు సన్మానం



**నేరేడుచర్ల (జనంసాక్షి):**
వాసవి,వనిత క్లబ్ ల ఆధ్వర్యం లో నూతనంగా ఎన్నికైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి ని బుధవారం శాలువాలు, పూల మాలలతో సన్మానించారు. అనంతరం వారి చేత ఫ్రూట్స్ కటింగ్ చేయించారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నీలా రామ్మూర్తి, వనితా క్లబ్ ప్రెసిడెంట్ చారగుండ్ల మల్లిక, ఐపిసి ఆఫీసర్ రాచకొండ విజయలక్ష్మి, రాచకొండ శ్రీనివాసరావు,కందిబండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి, కొత్త లక్ష్మణ్,ఊట్కూరి నటరాజు, గెల్లీ లక్ష్మీ ప్రసన్న, గెల్లీ లక్ష్మీనారాయణ,గోళ్ళ సుధాకర్, ఈగ శ్రీనివాసరావు,టి స్వామి, వాసవి క్లబ్ సెక్రటరీ చెరుకు రాము, ట్రెజరర్ చారగుండ్ల వెంకటేశ్వర్లు పోలిశెట్టి వెంకటేశ్వర్లు,రేపాల ఊర్మిల,జెగిని శ్రీవాణి, జ్యోతి,రాచకొండ అంజయ్య, గుండా సత్యనారాయణ, పోతుగంటి సత్య నారాయణ. మాశెట్టి సైయిద య్య, తడకమళ్ళ పరమేశం, పోలిశెట్టి ఈశ్వరయ్య, జూలూరు అశోకు,ఉప్పల కృపాకర్, గజవెల్లి వెంకటే శ్వర్లు, గజ్జల కోటేశ్వరరావు, నీల శ్రీనివాస్, గెల్లి శ్రీనివా స్, భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసు, కందిబండ హరి ప్రసాద్,వాసు, వీరవెల్లి కోటేశ్వరరావు, గుంటూరు రవి, గుంటూరు శ్రీనివాస్, సింగిరికొండ లచ్చయ్య,పారేపల్లి అశోక్, కొక్కండ్ల సుజాత,నీలా కళ్యాణి పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు వస్రాం తండాలో ఆ వార్డు కౌన్సిలర్ ధరావత్ విజయ చక్రు నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను, బోగ్ భండార్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్మి అనుసరిస్తూ, బంజారా సాంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అహింసావాదం, నిజాయితీ, ప్రకృతి ఆరాధనను బోధిస్తూ బంజారాల అభ్యున్నతికి, మూఢనమ్మకాలను తొలగించడానికి జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అభివృద్ధిలో మరింత పురోగతి సాధించాలని అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు చంద్రశేఖర్, లాలు నాయక్, సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం నాయక్,జిల్లా కార్యదర్శి సేవ్య నాయక్, సైదా నాయక్,శివ, వినోద్, భాను, బలరాం, హుస్సేన్, దారాసింగ్, తరుణ్, నగేష్, పవన్, మున్నా, హరిప్రసాద్, కృష్ణ, తుకారాం, లింగా తదితరులు పాల్గొన్నారు.



### కేంద్రీయ విద్యాలయ నిర్మాణం కొరకు స్థలం పరిశీలన

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయానికి కావలసిన స్థలం సేకరణ కొరకు సూర్యాపేట మున్సిపల్ పరిధిలో గల కేసారంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్థలాన్ని పరిశీలించారు.ఈ స్థల పరిశీలన బృందంలో కేంద్ర విద్యాలయ సంఘటన్ డిప్యూటీ కమిషనర్ సంతోష్, అసిస్టెంట్ కమిషనర్ ఇజ్రాయిల్, నల్గొండ కేంద్ర విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, తహసిల్దార్ కృష్ణయ్య ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రవన్న

**నాంపల్లి ,ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**
నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఆవుల పారిజాత శ్రీశైలం ల కుమారులు,కుమార్తె వైష్ణవి,శివ,మధు ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం బట్లపల్లి లో గల శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగింది ఈ కార్యక్రమానికి నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, స్వాముల వారి లింగోటం సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఆవుల వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు గడ్డి పుల్లయ్య, వార్డు సభ్యులు కీత హరినారాయణ, మారగోని గంగయ్య, జంపాల జంగయ్య,మారగోని యాదయ్య, కొమ్ము రామస్వామి, జంగిటి సైదయ్య,బెక్కం రాంబాబు, దుబ్బ కృష్ణయ్య, కేశగోని పరిమేష్, వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

### ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ మండలం ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**
పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిఅన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రైతువేదికలో మండల వ్యాప్తంగా మంజూరు అయిన 54 కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణి చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద ప్రజలను విస్మరించినీదని, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేస్తుందని, వాటిని వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి శోభారాని, ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, స్థానిక మార్కెట్ కమిటి చైర్మెన్ భీమా నాయక్, మండల అధ్యక్షులు పాశం సతిరెడ్డి, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి, బొల్ల శ్రీనివాస్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య,పలుసం సతీష్, బద్దం సంజీవరెడ్డి, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, వేములకొండ ఉప సర్పంచ్ అంబట్టి సాయికుమార్, కొండూరు భాస్కర్ , కొండూరు సాయి,వివిధ గ్రామాలలో సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

**పిఎసిఎస్ కేంద్రం ద్వారా రైతులకు పారదర్శకంగా పంపిణీ చేయాలి**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

**సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి**

**రామన్నపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**
రామన్నపేట మండలంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచి,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పారదర్శకంగా అందించాలని, రైతులను అయోమయానికి గురించేసే యాపును ఎత్తివేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహుదూర్ కు మరియు మండల వ్యవసాయ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా విక్రయాన్ని యాప్ లో పెట్టడంతో డీలర్లకు దగ్గరికి వారికే విక్రయిస్తుండడంతో సాధారణ చిన్న, సన్న కారు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మండలంలో సుమారుగా 15 వేల యూరియా బస్తాలు అవసరం పడతాయని కలుపు తీసే వ్యవధి కూడా అయిపోతుందని ఇంకా పది రోజులు దాటితే యూరియాతో కూడా అవసరం ఉన్నదని అన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని సింగల్ విండోలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచి పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి,మండల వ్యవసాయ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,భావండ్లపల్లి బాలరాజు శానకొండ రామచంద్రం, పల్లె సత్యం, వేముల మల్లేశం,కన్నెబోయిన రాజా లింగం,తాటిపాముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.